# 39

# న్యాయము స్థాపింపబడును

## (యెషయా 42)

"సేవకుని పాటలు"[1] అని పిలువబడు నాలుగింటిలోని మొదటి పాట 42వ అధ్యాయంలో కలదు. "సేవకుని" గూర్చిన గుర్తింపును కనుగొనుటకు పండితుల ఈ వాక్యభాగములు సూక్ష్మంగా అధ్యయనం చేశారు. నానావిధ పాటల్లో ఒకరి కంటే ఎక్కువ మంది సేవకులు ప్రస్తావింపబడినవారని మనము చూస్తాము. కానీ, సేవకులందరిలో అత్యున్నతమైన సేవకుడు ప్రభువైన యేసు క్రీస్తైయున్నాడు.

### మెస్సీయా సంబంధిత దైవసేవకుడు (42:1-4)

ఇదిగో నేను ఆదుకొను నా సేవకుడు
నేను ఏర్పరచుకొనినవాడు నా ప్రాణమునకు ప్రియుడు
అతనియందు నా ఆత్మను ఉంచియున్నాను
అతడు అన్యజనులకు న్యాయము కనుపరచును.
అతడు కేకలు వేయడు అరువడు
తన కంఠస్వరము వీధిలో వినబడనియ్యడు
నలిగిన రెల్లును అతడు విరువడు
మకమకలాడుచున్న జనుపనార వత్తిని ఆర్పడు
అతడు సత్యము ననుసరించి న్యాయము కనుపరచును.
భూలోకమున న్యాయము స్థాపించువరకు అతడు
  మందగిలడు నలుగుడుపడడు
ద్వీపములు అతని బోధకొరకు కనిపెట్టును.

"ఇదిగో, నేను ఆదుకొను నా సేవకుడు" (1 వచనం) అని పాటను ప్రారంభించుచున్నది. 41:8 వచనంలో సూచింపబడినట్లు, సేవకుని గుర్తింపు ఈ పదము ఉపయోగింపబడిన సందర్భమునుబట్టి నిర్ధారింపబడవలెను. సేవకుడు ఇశ్రాయేలే అని 41వ అధ్యాయంలో సుస్పష్టంగా తెలియజెప్పబడినది. ఏదిఏమైనా, ఇక్కడ, మెస్సీయాను సూచించుటకు ఈ భావము విస్తృతము చేయబడుచున్నది. మత్తయి వ్రాసిన సువార్తలో ఈ వచనములు ఉల్లేఖించిచెప్పబడి యేసు పరిచర్యకు వర్తింపజేయబడిన సందర్భముతో, ఈ విషయము రూఢిపర్చబడుచున్నది (మత్తయి 12:18-21).[2]

"ఈయన మీద నా **ఆత్మ** నుంచెదను" అని దేవుడు సెలవిచ్చుచున్నాడు. ఆయన తన పని నిమిత్తము సేవకున్ని సంపూర్ణంగా సన్నద్ధం చేస్తాడు. ఈ పదజాలము యొక్క నెరవేర్పు మత్తయి 3:16లో చూడనగును. "యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలో నుండి ఒడ్డునకు వచ్చెను; ఇదిగో ఆకాశము తెరవబడెను, *దేవుని ఆత్మ* పావురమువలె దిగి తన మీదికి వచ్చుట చూచెను."

సేవకుని కార్యభారము ఈ విధముగా వర్ణింపబడినది: “అతడు అన్యజనులకు న్యాయము కనపరచును.” “న్యాయము” (*misphat*) అనగా “న్యాయబద్ధమైన సమత్వము” కంటే మించినది. ఈ “న్యాయము” చట్టములేర్పరచెడు, శాసనాధికారపూర్వకమైన మరియు న్యాయబద్ధముగా నిర్వహింపబడు బాధ్యతలు వెవ్వేరు అంశములని నేటి అత్యధిక దేశములు అనుకొనుచున్నవి, కానీ ఇవన్నీ కూడ దేవుని వలననే సమకూడి కలుగునవని హెబ్రీయులు తలంచారు. “దీని విస్తృతమైన భావము ప్రకారము ఇందులో అందరికి సంబంధించిన అంశాలు సంబోధింపబడు సామాజిక అనుశాసనములు ఇమిడియున్నవి.”[3]

2 మరియు 3 వచనములలో ఈ సేవకుడు తన కార్యభారమును నిర్వర్తించుటకు అవలంభించు అనకువగల విధానము వర్ణించుచున్న వ్యతిరేకార్థక క్రియా పదములున్నవి. ఈ సేవకుని విధానమునకును సన్హెరీబు మరియు నెబుకద్నెజరువంటి విజేతలవలె డంబములు పలుకుచున్న వారి విధానమునకును మధ్య మనము ఎంతో నిశ్చితమైన తారతమ్యమును చూచుచున్నాము కదా![4]

“న్యాయము” గూర్చి రెండవ నివేదన సేవకుడు తన కార్యభారములు నెరవేర్చుటలో కనుపరచు విశ్వసనీయతను ఉద్ఘాటించి చెప్పుచున్నది: “అతడు సత్యము ననుసరించి న్యాయము కనుపరచును.”(3బి) “భూలోకములో” న్యాయము స్థాపింపబడవలసినదై యుండెను (4 వచనం). అది కేవలము ఒక సాధ్యమగు కార్యమని ఆయన చెప్పాడు; ఆయన దానిని అమలుచేయును.[5] ప్రకృతిలో గల భూలోక రాజ్యములన్నిటి పొలిమేరలు పరిమితమైనవై యున్నవి. కానీ దేవుని రాజ్యమునకు భౌగోళిక సరిహద్దులు లేవు. భూలోకము “మరియు ద్వీపములు అతని బోధ కొరకు కనిపెట్టును” అని ప్రవక్త పలుకుచున్నాడు (4 వచనం). సుదూర ప్రాంతములలోని ద్వీపములు సహితము మెస్సీయా కార్యములనుబట్టి ఆనందించునని ప్రవక్త ప్రకటించిన మూడింటిలో ఇది మొదటిసారి (51:5; 60:9 చూడుము). సేవకుడు తనకప్పగింపబడిన కార్యభారమును నిర్వర్తించకుండా ఆయనను ఏదియు ఆటంకపరచజాలదు: “భూలోకమున న్యాయము స్థాపించువరకు అతడు మందగిలడు నలుగుడుపడడు” (4ఎ వచనం).

## సేవకుని పనిని దేవుడు స్థిరపర్చుచున్నాడు (42:5–9)

ఆకాశములను సృజించి వాటిని విశాలపరచి
భూమిని అందులో పుట్టిన సమస్తమును పరచి
దానిమీదనున్న జనులకు ప్రాణమును దానిలో నడచు
    వారికి జీవాత్మను ఇచ్చుచున్న దేవుడైన యెహోవా
    ఈలాగు సెలవిచ్చుచున్నాడు.
గ్రుడ్డివారి కన్నులు తెరచుటకును
బంధింపబడినవారిని చెరసాలలోనుండి వెలుపలికి తెచ్చుటకును
చీకటిలో నివసించువారిని బందీగృహములోనుండి
    వెలుపలికి తెచ్చుటకును
యెహోవానగు నేనే నీతివిషయములలో నిన్ను పిలిచి
    నీ చేయి పట్టుకొనియున్నాను
నిన్ను కాపాడి ప్రజలకొరకు నిబంధనగాను అన్య
    జనులకు వెలుగుగాను నిన్ను నియమించియున్నాను.

యెహోవాను నేనే; ఇదే నా నామము మరి ఎవనికిని
నా మహిమను నేనిచ్చువాడను కాను
నాకు రావలసిన స్తోత్రమును విగ్రహములకు చెందనియ్యను.
మునుపటి సంగతులు సంభవించెను గదా
క్రొత్త సంగతులు తెలియజేయుచున్నాను
పుట్టకమునుపే వాటిని మీకు తెలుపుచున్నాను.

దేవుడు మానవజాతితో కలిగియున్న ఎల్లప్పుడు ఏకరీతిగానుండు సంబంధమును వర్ణించుటకు 5వ వచనంలో నాల్గు అసమాపక క్రియా పదములు ఉపయోగింపబడినవి: "సృజించి," "విశాలపరచి," "పరచి," "ఇచ్చుచున్న" ఈ వచనములో దేవుడు (*el,* "సర్వశక్తిమంతుడైనవాడు") మరియు "యెహోవా" (*YHWH,* "నిబంధన దేవుడు") అను రెండు పదములు ఉద్ఘాటన నిమిత్తము కలిపి వాడబడినవి.[6]

"యెహోవాను నేనే" (6 వచనం) అను పదజాలము ఈ విభాగములో (40-48 అధ్యాయాలలో) 12సార్లు కనబడును. NASB అనువాదములో ఈ పదజాలము పదునాలుగుసార్లు కనబడును.[7] అది కనబడు ప్రతి సందర్భములో, దేవుడు ఒకే నిజమైన దేవుడుగా తన ప్రజలపట్ల కలిగియున్న విశిష్టమైన సంబంధము గూర్చి ఒక ప్రకటన చేయబడినది. "సేవకుడు ఏమి చేయుచున్నాడో అను దానికంటే సేవకుడు ఏమైయున్నాడో అనునది ప్రాముఖ్యమైన విషయంగా పరిగణింపబడుచున్నదను అభిప్రాయము నాకు కలుగుచున్నది"[8] అని Jim McGuiggan చెప్పుచున్నాడు.

"నిన్ను కాపాడి ప్రజలకొరకు నిబంధనగాను అన్యజనులకు వెలుగుగాను నిన్ను నియమించియున్నాను" అని దేవుడు యూదాకు సెలవిచ్చాడు. సేవకుడు ప్రజలకు ఒక "నిబంధనయై" (*berith*) యుండవలసి యున్నది. "నిబంధన" అను భావము బైబిలుయందంతటను కొట్టొచ్చినట్లు కనబడును. ఈ పదము NASB అనువాదములో 295సార్లు అగుపించును. ఇది దేవుడు తన ప్రజలతో కలిగియున్న స్థిరమైన సంబంధము గూర్చి తెలియజెప్పుచున్నది. "ప్రజలు" అనగానే ఇది ఇశ్రాయేలుకు మాత్రమే పరిమితమైన పదము కాదు. కానీ "సమస్త జనులకును" చెందునట్లు పొడిగింపబడినదై యున్నది. "సేవకుడు ఒక నిబంధనయై యున్నాడని చెప్పుట, నిబంధన సంబంధమైన సకలాశీర్వాదములు ఈయనలో చేర్చబడియున్నవి, వాటి మూలము మరియు పుట్టుక ఈయనలోనే ఉన్నది. వాటిని పంచిపెట్టువాడు కూడా ఆయనే అని చెప్పుటయే."[9] నిబంధన ఆశీర్వాదములు యేసు తన మృతుల పునరుత్థానము చేత ప్రదానము చేసిన నిత్య నిబంధన రక్తము ద్వారా కలిగినవి (హెబ్రీయులకు 13:20 చూడుము). సేవకుడు "అన్యజనులకు వెలుగై" ఉండును, ఇదే ఘోషణ 49:6లో పునఃరుద్ఘాటింపబడినది. యోహాను వ్రాసిన సువార్తలో, యేసు "లోకమునకు వెలుగైయున్నాడు" అని చాటిచెప్పబడినది (8:12; 9:5; 1:4, 5; 12:46 చూడుము).

7వ వచనము, దేశబహిష్కృతులై చెరగానున్న ఇశ్రాయేలీయులు తిరిగి స్వదేశమునకు వచ్చుట గూర్చిన ప్రస్తాపన కాదు. కానీ హెబ్రీయులకు 9:16-20లో వివరింపబడినట్లుగా యేసు ద్వారా యూదులకైతేనేమి అన్యజనులకైతేనేమి కలుగు రక్షణకు సంబంధించినదై యున్నది.

"యెహోవాను నేనే; ఇదే నా నామము" అన్న ఘోషణను (8 వచనం) మనము

చదివినప్పుడు, దేవుడు మోషేతో మండుచుండినను కాలిపోని పొద దగ్గర పలికిన మాటలను జ్ఞాపకముకు తెచ్చుకొందుము (నిర్గమకాండము 3:13-15). దేవుడు తన నిబంధన నామమును బయలుపర్చినది అక్కడే. యూదులకు చెందిన భాషల్లో,[10] ఒకరి పేరు అతని స్వభావమును వ్యక్తము తెలియజేయును. "యెహోవా" అను నామము ఒకే ఒక నిజమైన దేవుని యొక్క వ్యక్తిగతమును మరియు మార్పుచెందని యథార్థతను వ్యక్తము చేయుచున్నది ఆయన మాత్రమే ఆరాధింపదగినవాడును సేవింపదగినవాడునై యున్నాడు.

దేవుడు ముందుగా తెలియజెప్పిన విషయాలు తన ప్రవక్తల ద్వారా నెరవేరినట్లే, భవిష్యత్తు గూర్చి తెలియజెప్పినవి కూడా నెరవేరును (9 వచనం). దేవుడు విమోచన సంబంధ వాగ్దానమును తన మహా కృపతో మనకు ప్రసాదించాడు కాబట్టి అది ఖచ్చితమైనది.

### ఒక క్రొత్త గీతము పాడుడి (42:10-13)

ఇంతకు మునుపటి ఆలోచనలు యెషయా దేవుని కొరకు ఒక క్రొత్త స్తుతి గీతమును గానముచేయునట్లు ఆయనను ప్రేరేపించినవి. దేవుని గూర్చి గానము చేయబడుచున్న ఈ సంతోషకరమైన స్తుతిగానములో చేరవలెనని భూలోకమంతయు విజ్ఞప్తిచేయబడినది.

> సముద్రప్రయాణము చేయువారలారా, సముద్రములోని సమస్తమా,
> ద్వీపములారా, ద్వీప నివాసులారా,
> యెహోవాకు క్రొత్త గీతము పాడుడి
> భూదిగంతములనుండి ఆయనను స్తుతించుడి.
> అరణ్యమును దాని పురములును కేదారు నివాస గ్రామములును బిగ్గరగా పాడవలెను
> సెల నివాసులు సంతోషించుదురు గాక
> పర్వతముల శిఖరములనుండి వారు కేకలు వేయుదురు గాక.
> ప్రభావముగలవాడని మనుష్యులు యెహోవాను కొనియాడుదురు గాక
> ద్వీపములలో ఆయన స్తోత్రము ప్రచురము చేయుదురు గాక.

10-13 వచనములు పాటలు పాడుట గూర్చి చెప్పుచున్నవి. స్తుతిగానములో చేరవలెనని "భూదిగంతములయందు నివసించువారు" పిలువబడిరి. దేవునికి స్తుతిగానము చేయుటలో చేరవలసినదని ద్వీపములలోని వాస్తవ్యులు మరియు అరణ్యములో నివసించుచుండినవారు విజ్ఞప్తి చేయబడిరి. "కేదారు" (ఇంతకుమునపు 21:17లో పేర్కొనబడనది) మరియు "సెల" (16:1) ప్రత్యేకించి పేర్కొనబడినవి. "కేదారు," ఉత్తర అరేబియా జాతి, "సెల" ఎదోము ముఖ్యపట్టణమైయుండిన పెట్రా యొక్క పూర్వపు పేరును సూచించుచున్నదనుటకు అవకాశములు కలవు.

> యెహోవా శూరునివలె బయలుదేరును
> యోధునివలె ఆయన తన ఆసక్తి రేపుకొనును
> ఆయన హుంకరించుచు తన శత్రువులను ఎదిరించును
> వారియెదుట తన పరాక్రమము కనుపరచుకొనును.

ఇశ్రాయేలు ఫరో సైన్యము చేతిలోనుండి తప్పించుకొని, ఎర్రసముద్రము గుండా దాటి వెళ్లినప్పుడు, "యెహోవా యుద్ధశూరుడు; యెహోవా అని ఆయనకు పేరు" అని వారందరు స్తుతిగానము చేయవలెనని మోషే ఇశ్రాయేలీయులందరికి ఆజ్ఞాపించాడు (నిర్గమకాండము

15:3). “నీ దేవుడైన యెహోవా నీ మధ్య ఉన్నాడు; ఆయన శక్తిమంతుడు, ఆయన మిమ్మును రక్షించును, ఆయన బహు ఆనందముతో నీయందు సంతోషించును, నీయందు తనకున్న ప్రేమనుబట్టి శాంతమువహించి నీయందలి సంతోషముచేత ఆయన హర్షించును” అని ప్రవక్తయైన జెఫన్యా ఇశ్రాయేలుకు అభయమిచ్చాడు (జెఫన్యా 3:17).

13వ వచనంలో “యెహోవా” అను పదము నొక్కిచెప్పబడుచున్నది. విజయమునిచ్చు యుద్ధవీరుని గూర్చి నొక్కివక్కాణించుచు మూల భాషలోని వాక్యములో ఇది మొదటి పదమై యున్నది.

### ఇశ్రాయేలు, అంధుడైన సేవకుడు (42:14–25)

మనము 18 మరియు 24వ వచనము వరకు వచ్చునప్పటికి కూడ గ్రుడ్డి సేవకుడై యున్నవాడు అవిశ్వాసులైన ఇశ్రాయేలు ప్రజలే అని యెషయా గుర్తించుచున్నట్లు మనము గ్రహించము. ఈ విధంగా ఈ అధ్యాయం ఇద్దరు సేవకులను వర్ణించుచున్నది: దేవుని కార్యమును నెరవేర్చువాడు ఒకడు, విడుదల దీవెనలను ఇంకా పొందుకొనుచునే యుండువాడు మరొకడు.

చిరకాలమునుండి నేను మౌనముగా ఉంటిని
ఊరకొని నన్ను అణచుకొంటిని
ప్రసవవేదనపడు స్త్రీవలె విడువకుండ నేను బలవంతముగా
    ఊపిరితీయుచు ఒగర్చుచు రోజుచునున్నాను.
పర్వతములను కొండలను పాడుచేయుదును
వాటిమీది చెట్టుచేమలన్నిటిని ఎండిపోచేయుదును
నదులను ద్వీపములుగా చేయుదును
మడుగులను ఆరిపోచేయుదును.
వారెరుగనిమార్గమున గ్రుడ్డివారిని తీసికొని వచ్చెదను
వారెరుగని త్రోవలలో వారిని నడిపింతును
వారి యెదుట చీకటిని వెలుగుగాను వంకర త్రోవలను
    చక్కగాను చేయుదును
నేను వారిని విడువక యీ కార్యములు చేయుదును
చెక్కినవిగ్రహములను ఆశ్రయించి పోతవిగ్రహ ములను చూచి
మీరే మాకు దేవతలని చెప్పువారు వెనుకకు తొలగి
    కేవలము సిగ్గుపడుచున్నారు.

పాపమునకు రావలసిన శిక్ష ఇంకా పూర్తికాలేదను వాస్తవమునుబట్టి దేవుడు “మౌనముగా” (14 వచనం) ఉంటున్నాడు. ఆ సమయము వచ్చినప్పుడు, ఆయన తన ప్రజల పక్షమున తగు చర్య తీసికొంటాడు. ప్రవక్తలు “ప్రసవవేదనపడుచున్న స్త్రీని” విపత్తుకు ఒక ఉపమాలంకారముగా ఉపయోగించుకొనుచున్నారు (యెషయా 13:8; 21:3; యిర్మీయా 6:24; 13:21; మీకా 4:9, 10).

15 మరియు 16 వచనములలో దేవుని విడుదల కళ్లకు కట్టినట్లుగా చిత్రీకరింపబడి యున్నది. ఈ పురోభివృద్ధిని ఏదైనను అడ్డుపడలేదు. ఎవరైనను ఆటంకపరచలేరు. అంధత్వమను అభిప్రాయము ప్రజలు తమ్మునుతాము విడిపించుకొనలేని అసమర్థతను సూచించుచున్నది.[11]

"విగ్రహములను ఆశ్రయించువారు" (17 వచనం) పూర్తి పరాభవము పాలగుదురు. ప్రవక్త తన గ్రంథమంతటిలోను నిలకడగా తెలియజేయుచుండిన సందేశమిదే అయియున్నది.[12]

చెవిటివారలారా, వినుడి
గ్రుడ్డివారలారా, మీరు గ్రహించునట్లు ఆలోచించుడి.
నా సేవకుడు తప్ప మరి ఎవడు గ్రుడ్డివాడు?
నేను పంపు నా దూత తప్ప మరి ఎవడు చెవిటివాడు?
నా భక్తుడు తప్ప మరి ఎవడు గ్రుడ్డివాడు?
యెహోవా సేవకుడు తప్ప మరి ఎవడు గ్రుడ్డివాడు?
నీవు అనేక సంగతులను చూచుచున్నావు గాని గ్రహింపకున్నావు
వారు చెవి యొగ్గిరిగాని వినకున్నారు.
యెహోవా తన నీతినిబట్టి సంతోషముగలవాడై
ఉపదేశక్రమమొకటి ఘనపరచి గొప్పచేసెను
అయినను ఈ జనము అపహరింపబడి దోపుడు సొమ్మాయెను
ఎవరును తప్పించుకొనకుండ వారందరు గుహలలో చిక్కుపడియున్నారు
వారు బందీగృహములలో దాచబడియున్నారు
దోపుడుపాలైరి విడిపించువాడెవడును లేడు
అపహరింపబడిరి తిరిగి రప్పించుమని చెప్పువాడెవడును లేడు.

18 నుండి 20 వచనములలో రెండు ఆజ్ఞలు, "వినుడి" మరియు "గ్రహించునట్లు ఆలోచించుడి" (బహువచనములోనున్న విధివాచకములు), అని "చెవిటి" మరియు "గ్రుడ్డి" ప్రజలకు (బహు వచనములో నున్న నామవాచకములు) ఇవ్వబడినవి. ఇక్కడ చిత్రించబడిన ఆధ్యాత్మిక పరిస్థితి దేవుని సేవకుడు. ఇశ్రాయేలు యొక్క గ్రుడ్డితనము మరియు చెవిటితనము గూర్చి 6:9, 10లో గల ప్రకటనలను ప్రతిధ్వనించుచున్నది.

"యెహోవా ... సంతోషముగలవాడై ఉపదేశక్రమమొకటి ఘనపరచి గొప్ప చేసెను" అని యెషయా చెప్పుచున్నాడు (21 వచనం). హెబ్రీ భాషలో గల పదము "ఉపదేశ క్రమము"/"ధర్మశాస్త్రము" (*torah*) బైబిలులోని ఆది పంచకములో గల మోషే శాసనమును ఖచ్చితంగా కలుపుకొనియుండగా, దేవుడు ప్రవక్తల ద్వారా చేసిన ఉపదేశములు కూడా దానిలో కలిసియున్నవి. "దేవుడు జీవితము యొక్క స్వభావమును మరియు అర్థమును బయలుపరచిన విషయముల గూర్చి *torah* తెలియజెప్పుచున్నది."[13]

ఇశ్రాయేలు తన భయంకరమైన దుస్థితి నుండి తనకైతాను విడిపించుకొనలేకపోయినది (22 వచనం). దేవుని చర్య మాత్రమే ఆ విడుదలను సాధించగలిగినది.

మీలో ఎవడు దానికి చెవి యొగ్గును?
రాబోవుకాలమునకై ఎవడు ఆలకించి వినును?
యెహోవాకు విరోధముగా మనము పాపముచేసితిమి
వారు ఆయన మార్గములలో నడవనొల్లకపోయిరి
ఆయన ఉపదేశమును వారంగీకరింపకపోయిరి
యాకోబును దోపుసొమ్ముగా అప్పగించినవాడు,
దోచుకొనువారికి ఇశ్రాయేలును అప్పగించినవాడు యెహోవాయే గదా?

కావున ఆయన వానిమీద తన కోపాగ్నియు యుద్ధ బలమును కుమ్మరించెను
అది వానిచుట్టు అగ్ని రాజచేసెను
అయినను వాడు దాని గ్రహింపలేదు
అది వానికి అంటుకొనెను గాని వాడు మనస్సున పెట్టలేదు.

వారికి ఆపదలు ఎదురైనప్పుడు “ఎందుకు?” అని ప్రశ్నించుటకు ఇశ్రాయేలీయులు ఉన్మాధులై యుండిరి. “ఈ ఆపద నాకెందుకు రావాలి!” ఇది నాకు సంభవింపవలసినది కాదు, నేను దీనికి యోగ్యుడను కాను” అని అడుగుచుండు వైఖరిని ఇది కనుపర్చుచున్నది. ఏదిఏమైనా, దేవుడు, తన ప్రవక్త ద్వారా, వారి కష్టాలకు కారణం వారి దుర్మార్గతయే అని దానిని సమృద్ధిగా స్పష్టంచేసాడు (23–25 వచనాలు).

---

సూచనలు

[1]మిగతా రిఫరెన్సులు – యెషయా 49:1–13; 50:4–11; 52:13–53:12. [2]“నా సేవకుడు” అను పదజాలమును దేవుడు ఈ క్రిందివారిని సూచిస్తూ ఉపయోగించాడు: అబ్రాహాము (ఆదికాండము 26:24), మోషే (సంఖ్యాకాండము 12:6), కాలేబు (సంఖ్యాకాండమ 14:24), దావీదు (2 సమూయేలు 3:18; యెషయా 37:35), యోబు (1:8), యెషయా (20:3), ఎల్యాకీము (యెషయా 22:20), ఇశ్రాయేలు/యాకోబు (యెషయా 41:8), నెబుకద్నెజరు (యిర్మీయా 25:9), మరియు జెరుబ్బాబెలు (హగ్గయి 2:23). నెబుకద్నెజరు మరియు ఇశ్రాయేలు/యాకోబు విషయములో జరిగినట్లుగా, అప్పుడప్పుడు ఒకరు తనకు తెలియకుండానే దేవుని సేవకుడై యుండవచ్చునని స్పష్టమగుచున్నది. ఒక నిర్దిష్ట పరిస్థితిలో దేవుని ఉద్దేశములను నెరవేర్చినవాడు సేవకుడైయుండెను. [3]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 40-66,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1998), 110-11. [4]Taylor Prism of Sennacherib యొక్క ఒక అనువాదము మరియు “Nebuchadnezzar’s Expedition to Syria” యొక్క సమాచారము James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament,* 3rd ed. (Princeton: Princeton University Press, 1969), 287-88, 307లో ఇవ్వబడియున్నవి. [5]Oswalt, 112. [6]దేవుని గూర్చిన వర్ణన కొరకు యెషయా 40:12–26ను చూడుము. [7]యెషయా 41:13; 42:6, 8; 43:3, 11, 15; 45:5, 6, 7, 18; 48:17; 49:23; 51:15; 44:24 చూడుము. [8]Jim McGuiggan, *The Book of Isaiah, Looking Into The Bible Series* (Lubbock, Tex.: Montex Publishing Co., 1985), 213. [9]Edward J. Young, *The Book of Isaiah*, vol. 3, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 120. [10]యూదులకు సంబంధించిన భాషలు వాటి పేరును నోవహు కుమారుడైన షేము నుండి పొందుకొనినవి. అవేవనగా, అక్కాడియన్, యూగరిటిక్, హీబ్రూ, అరమెయిక్, గా ఎజ్, మరియు అరబిక్ భాష.

[11]Clyde M. Woods, *People’s Old Testament Notes: Isaiah* (Henderson, Tenn.: Woods Publications, 2002), 185. [12]యెషయా 2:18, 20; 10:11; 45:16; 57:13. [13]Oswalt, 132.

---

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ “ఇదిగో, నా సేవకుడు” ❖❖❖
### (42:1–4)

యేసు క్రియలు మరియు స్ఫూర్తి యొక్క ఒక వివరణవలె, యెషయా 42:1–3, మత్తయి 12:18–21లో ఉల్లేఖించి చెప్పబడినది. ఈ వచనములను అర్థంచేసికొనుటకు మనము

మత్తయి వ్రాసిన అర్థవివరణమును మనకు మార్గదర్శకముగా ఉపయోగించుచూ, దేవుని యొక్క సేవకునిలో ఉండవలసిన గుణగణాల గూర్చిన మన ఆలోచనల్లో ప్రాధాన్యతనిద్దాము.

*దేవుడు అతనిని ఆదుకొనును.* "ఇదిగో, నేను ఆదుకొను నా సేవకుడు" అని దేవుడైన యెహోవా సెలవిచ్చాడు. అతడు తన పనులను చేయగలుగుచు సంకటములను ఎదుర్కొనునట్లు అతడు బలపర్చబడును.

*దేవుడు అతనియందు ఆనందించును.* అతని చేష్టలు ఆహ్లాదమును కలిగించునదై యుండును. "నేను ఏర్పరచుకొనినవాడు నా ప్రాణమునకు ప్రియుడు" అని దేవుడు అతని గూర్చి చెప్పుచున్నాడు.

*దేవుని శక్తి అతని మీద నిలుచును.* "అతనియందు నా ఆత్మను ఉంచియున్నాను" అని దేవుడు సెలవిచ్చాడు. దేవుని శక్తితోను, దేవుని శక్తి ద్వారాను అతని పనులు సంపూర్తి చేయబడుచుండును.

*అతడు కనికరముతో పనులు చేయును.* "నలిగిన రెల్లును అతడు విరువడు, మకమకలాడుచున్న జనుపనార వత్తిని ఆర్పడు" అని యెషయా ప్రవచించాడు. విరిగినలిగిన ఆత్మగలవారితో క్రీస్తు బహు జాగ్రత్తతోను సున్నితముగాను వ్యవహరించును.

*అతడు భూలోకమందు న్యాయమును స్థాపించును.* నీతియుక్తమైన ఆదరణను కలుగజేయుచు భూలోకమందు సత్యము ననుసరించి న్యాయమును చేకూర్చుట అతని కార్యభారమై యున్నది.

ఈ ప్రత్యేక లక్షణములు, వాటి అత్యుత్తమ భావనలో, మెస్సీయా చేత మాత్రమే అభివ్యక్తము చేయబడగలవు. ఏదిఏమైనా, అవి దేవుని సేవకులలో విశ్వసనీయులైన ఎవరినైనను కూడా వర్ణించగలవు. క్రైస్తవుడనువాడు దేవుని బలముచేత బలముగా ఎత్తిపట్టుకొనబడువాడును, అతనియందు దేవుడు ఆనందించువాడును, అతనిపై దేవుని శక్తి నిలిచియుండువాడును, కనికరముతో పనులుచేయువాడును, భూలోకమునకు న్యాయము చేకూర్చువాడైయున్నాడు. మనము ఈ గుణగణాలను దేవుని యథార్థమైన సేవకుని సూచికలవలె మనముందుంచుకొందము.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ దేవుని సేవకుడు ❖❖❖
### (42:1–4)

యెషయా 42:1–4, ఈ విభాగములో (49:1–13; 50; 52:13–53:12 చూడుము) గల నాలుగు సేవకుని పాటలలో మొదటి పాట. కొన్ని పర్యాయములు ఈ పాటలలో గల సేవకుడు ఇశ్రాయేలన్నట్లు అగుపించును; మిగతా సమయాల్లో, యెషయా 53లో వలె, అది మెస్సీయాయే అయియుండును. ఒక విధంగా చూచినట్లయితే, ఇశ్రాయేలు క్రీస్తుకు ముంగుర్తై యుండెను. రెండు అర్థవివరణములను కలిపినప్పుడు పాటలు అర్థవంతమైనవగును. యెషయా గ్రంథంలోని పాటలలో నుండి "శ్రమనొందు సేవకుడు" గూర్చిన విమర్శనాత్మక

అధ్యయనములకు అతిప్రాముఖ్యమైనదై యున్నది.

సేవకుని పాటలలో మొదటిది దేవుని ఆత్మ అతనియందు ఆనందించు సేవకుని గూర్చి తెలియజెప్పుచున్నది (1 వచనం). 2వ వచనములోగల ప్రతిరూపము సాత్వీకమునకు మరియు సున్నితత్వమునకు సంబంధించినదై యున్నది. 3వ వచనము విరుచుటకు సేవకుడు ఇష్టపడని "ఒక నలిగిన రెల్లు" మరియు అతడు ఆర్పని "మకమకలాడు జనుపనార వత్తి" గూర్చి తెలియజెప్పుచున్నది. ఇక్కడ వర్ణింపబడిన రెల్లు అదివరకే మెత్తగాను లేతగాను ఉండినది. అది వంగిపోవుటకు అప్పటికే ఆరంభించినది. గానీ దేవుని సేవకుడు దానిని విరువడు. కొందరు నలిగిన రెల్లువలె ఉందురు. వారు "ఇలా పట్టుకుంటేనే పగిలిపోతుంది" అన్నంత సున్నితమైనవారు మరియు వారికి అనేక సమస్యలుండును. దేవుడు ఇటువంటి వారిని కట్టివేయును, ఆయన వారిని లెక్కచేయకుండా తన కాళ్లతో త్రొక్కడు.

సేవకుడు మకమకలాడు జనుప నారవత్తిని కూడా ఆర్పడు. యెషయా దినములలో, వెలుగు కొరకు ప్రజలు దీపములు వెలిగించుకొనుచుండిరి. ఈ దీపముల కోలగానుండి చెంబుకొమ్ములు (ధార జారుటకు) కలిగియుండిన గిన్నెల వలె ఉండినవి. వారు ఆ గిన్నెలను ఒలీవ నూనెతో నింపి వాటి అంచులలో ధార జారు కొమ్మువలె అగుపించు ఒక వత్తిని ఉంచుదురు. కొన్ని దీపములలో రెండు లేక మూడు వెవ్వేరు ధారజారు కొమ్ములుండినవి. కొన్ని పర్యాయములు ఒక వత్తి సరిగా వెలుగదు, సరికదా, ఎక్కువ పొగను బయటికి వదులుతుంది. ఏదిఏమైనా, అప్పుడు దేవుని సేవకుడు ఆ దీపము చక్కగా మండి వెలుగును విరజిమ్మునట్లు గాలి కొట్టును.

సహజంగానే, వాస్తవానికి యెషయా చెప్పుచుండినది రెల్లులు మరియు దీపముల గూర్చి కాదు; ఆయన ప్రజల గూర్చి చెప్పుచుండెను, నలిగిన రెల్లు మరియు మకమకలాడుచున్న వత్తి జీవితంలో పెనుగులాడుచుండిన ప్రజలకు ప్రతినిధులైయున్నవి. ఈ సేవకుడు వారికి సహాయము చేయును. ఆయన వారికి న్యాయమును స్థాపించును (4 వచనం).

సేవకుని గూర్చిన ఈ పాట క్రొత్త నిబంధనలో ఉల్లేఖించి ప్రస్తావింపబడి యేసు క్రీస్తునకు అన్వయింపబడినది. మత్తయి వ్రాసిన సువార్త 12వ అధ్యాయంలోని సందర్భము యేసు పరిచర్యను గూర్చి తెలియజెప్పుచున్నది. ఈ వాక్యభాగము మత్తయి 12:18-21లో ఉల్లేఖించి చెప్పబడినది గనుక, అది క్రీస్తును సూచించుచుండినదనియు, ఇశ్రాయేలును సహితము సూచించుట సాధ్యమేననియు మనము గ్రహించగలము.

## ❖❖❖ "భూదిగంతముల నుండి ఆయనను స్తుతించుడి!" ❖❖❖
## (42:10, 11)

"యెహోవాకు క్రొత్త గీతము పాడుడి" అని యెషయా చెప్పుచున్నాడు:

> సముద్రప్రయాణము చేయువారలారా, సముద్రములోని సమస్తమా,
> ద్వీపములారా, ద్వీప నివాసులారా,
> యెహోవాకు క్రొత్త గీతము పాడుడి
> భూదిగంతములనుండి ఆయనను స్తుతించుడి.
> అరణ్యమును దాని పురములును కేదారు నివాస
>     గ్రామములును బిగ్గరగా పాడవలెను

సెల నివాసులు సంతోషించుదురు గాక
పర్వతముల శిఖరములనుండి వారు కేకలు వేయుదురు
గాక (10, 11 వచనాలు).

ప్రతి ఒక్కరు మరియు ప్రతి వస్తువు భూదిగంతముల నుండి, భూమియు భూనివాసులును దేవునికి స్తుతి గానము చేయవలసియుండినది. స్తుతి గానముచేయవలసినవారి జాబితాలో కేదారు మరియు సెల ప్రజలు ప్రత్యేకముగా కలుపబడియున్నారు. కేదారు, అరేబియా దేశంలో పాలస్తీనా ప్రాంతమునకు తూర్పు దిశన ఉండినది. సెల, ఎదోము భూభాగములో ఒక స్థలమని భావింపబడినది. ఈ పేరుకు "రాయి"/"బండ" అని అర్థము. గనుకనే అది Petraకు, ఒక పర్వత శిలలోనుండి తొలుచబడిన పట్టణమునకు, ఒక పాత పేరైయుండవచ్చునని మనము అనుకొందుము. ఈ పట్టణము యిక ముందు అది మరెన్నటికినీ నివాసయోగ్యమైనదైయుండదని ఎదోమీయులకు విరోధముగా ఓబద్యా పలికిన భవిష్యత్తు చెప్పు దేవస్థానములో/యూదుల దేవాలయం గర్భగుడిలో భాగమైయుండినది. సెల, హీబ్రూ మరియు పెట్రా (Petra), గ్రీకు పేరైనందువలనను, వాటి అర్థం కూడా "రాయి"/"బండ" యైనందువలనను, సెల అను పేరు పెట్రా అను పేరుకు హెబ్రీ అనువాదమై యుండును.